


## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో
# కొండాపూర్ కాంగ్రెస్ నేతల సంబరాలు




శనివారం 14-2-2026 | పేజీలు : 10

# మెదక్‌లో హంగ్



**కమలం చేతిలో బల్దీయా**

**ఖిల్లా పై జెండా ఎగరాలంటే ఎంపీ రఘునందన్ రావు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందే**

**మున్సిపల్ కైవసం కాంగ్రెస్సా.. బిఆర్ ఎస్సా...?**

**ప్రతి వార్డులో రౌండ్ రౌండ్ కు అభ్యర్థులలో ఉత్కంట..**

**బిఆర్ ఎస్ 15 కైవసం.. బీజేపీ కీ 2 బిఎస్పీ 1**

**హస్తం ఖాతాలో 14 వార్డులు**

**15 వార్డులు గెలిచిన బిఆర్ఎస్ కు బీజేపీ మద్దత్తు ఇస్తుందా.....?**

**కౌన్సిలర్ లను క్యాంపు కు తరలించిన ఇరు పార్టీలు**

పిబ్రవరి 12: మున్సిపల్ ఎన్నికలలో మెదక్ పట్టణ ప్రజలు శుక్రవారం జరిగిన పుర కౌంటింగ్ లో విలక్షణమైన తీర్పు ఇవ్వడంతో ఎ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాలేదు. దింతో హంగ్ ఏర్పడింది. పట్టణంలో 32 వార్డులకు గాను 15 వార్డులు బిఆర్ ఎస్,14 కాంగ్రెస్, బీజేపీ 2,బి ఎస్పీ 1 వారి ఖాతాలో వేసుకున్నాయి.కాగా అన్ని వార్డుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన అభ్యర్థులతో పాటు పలు చోట్ల బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులు గట్టి పోటి ఇచ్చారు. దింతో బిఆర్ ఎస్ పార్టీలో చైర్మన్ పదవి కోసం కన్నేసిన అగ్రనేతలు ఓటమి చెందారు.. కాగా గతంలో చైర్మన్ పదవి బీఆర్ఎస్ దక్కించుకోగా, మళ్లీ ఈసారి దక్కించుకోవాలని ముమ్మరంగా ప్రయత్నం చేసినా మ్యాజిక్ ఫిగర్ కు రావాల్సిన 17 వార్డులకు 15 కైవసం చేసుకుంది.14 వార్డులు కైవసం చేసుకున్న కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఆ పార్టీ నాయకులు సైతం పీఠం కోసం ముమ్మర ప్రయత్నాలు మొదలెట్టారు. కాగా గతంలో బీజేపీకి రెండు స్థానాలు దక్కగా బిఆర్ ఎస్ కు మద్దత్తు పలికింది.ఈసారి గెలిచినా రెండు స్థానాలతో వైస్ చైర్మన్ గిరిని బీజేపీ కీ ఇచ్చి బల్దియా పీఠం దక్కించుకొనేందుకు గెలిచిన కౌన్సిలర్ లను క్యాంపుకు తరలించారు.వీరి ప్రయత్నంపలించాలంటే మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆశీస్సులు కావాల్సిందే.మరి ఇదే ప్రయత్నం స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ రావులు చేసి ఎలాగైనా మెదక్ బల్దీయాను దక్కించుకుంటారా అంటే తప్పకుండా చేయాల్సిన అవసరం ఉంది. 16 న చైర్మన్ పీఠం ఎవరికీ దక్కుతుందో వేచి చూద్దాం.

మెదక్ ప్రతినిధి) ప్రజాజ్యోతి:



## చైన్ స్నాచింగ్ ఘటనలో వేగంగా స్పందించిన టేక్మాల్ పోలీసులు

**స్నాచింగ్ కు పాల్పడిన నిందితుల అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు టేక్మాల్ ఎస్సై అరవింద్**

టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 13 :మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు టేక్మాల్ ఎస్ఐ అరవింద్ వెల్లడించారు. వివరాల ప్రకారం తంప్లూర్ గ్రామానికి చెందిన శ్యామల అనే మహిళ పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా, గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును అపహరించి అక్కడి నుండి పరారయ్యారు.బాధితురాలు వెంటనే టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణ ఆధారంగా నిందితులైన పాపయ్య, పోచయ్య గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దొంగిలించిన మూడు తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చైన్ స్నాచింగ్ ఘటనలు అధికమవుతున్నాయని ఎస్ఐ అరవింద్ తెలిపారు.




## ఈ గెలుపు ఖేడ్ అభివృద్ధికి
# నాంది కావాలి



## ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం

### గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్

కొల్చారం ( ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 13: ప్రజల దాహార్తి తీర్చడమే తన లక్ష్యమని సర్పంచ్ వెల్లి సంగమేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో రాంపూర్ గ్రామంలో నాలుగో వార్డులో తాగునీరు సమస్య ఉండడంతో సర్పంచ్ తన ఇంటి వద్ద ఉన్న స్థలంలో బోరు వేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోరు వేసి మోటర్ ను బిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై తను అహర్నిశలుగ కృషి చేస్తానని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న 10 రోజుల్లో గ్రామంలో పెద్దమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం పండగ ఉండడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య, గంగరాజు ,మధు, మల్లేశం, రాము తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వరకట్నాన్ని నిర్మూలిద్దాం..

## సమాజానికి స్ఫూర్తినిద్దాం!




నర్సాపూర్ ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) వరకట్న దురాచారాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించి, సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి పిలుపునిచ్చారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చిన్న చింతకుంట గ్రామంలో ఐకేపీ మహిళలకు వరకట్న నిషేధ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు.. వరకట్నం ఇచ్చినా, తీసుకున్నా చట్టరీత్యా నేరమని, దీనికి పాల్పడే వారు కఠిన శిక్షలకు గురవుతారని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ సరళ కుమారి మాట్లాడుతూ.. చిన్నపిల్లలకు బాల్య వివాహాలు చేయడం చట్టవిరుద్ధమని, అటువంటి పనులకు పాల్పడితే ఇరు కుటుంబాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాట్రాత్ రాజు, సాయిరాం, ఐసీడీఎస్ సిబ్బంది, ఆంజనేయులు, అరుణ, శ్రీనివాస్ డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఈ గెలుపు ఖేడ్ అభివృద్ధికి నాంది కావాలి

## కాంగ్రెస్ కు అవకాహం ఇచ్చిన ప్రజల ఋణం మర్చిపోలేం గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి





నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. ఉదయం నుండి కౌంటింగ్ ప్రారంభం నుండి కౌటింగ్ పోరులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 15కు 11 గెలుపొందగా మునిసిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీకే దక్కింది. మిగతా నలుగులో 3 టిఆర్ఎస్, ఒకటి సీటు బిజెపి గెలుపొందరు, 11 మంది కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో జోష్ మొదలైంది, కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన అభ్యర్థులను ఖేడ్ ఎమ్మెల్యే సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.......ఈ గెలుపు ఖేడ్ అభివృద్ధికి నాంది కావాలని, కాంగ్రెస్ కు అవకాహం ఇచ్చిన ప్రజల ఋణం మర్చిపోలేం అని, గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సన్మానించరు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి చూసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించారాని అన్నారు.ఖేడ్ కాగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో పి, చెంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,

కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులు
1)2వ వార్డులో గెలుపొందిన సురేఖ విట్టల్
2)4వ వార్డ దారం శంకర్ సెట్,
3)5 వ వార్డులో గెలుపొందిన మహేష్ చౌహన్,
4)6 వ వార్డులో గెలుపొందిన భగవాన్ లక్ష్మణ్,5)8వ వార్డులో గెలుపొందిన నగేష్ కుమార్ శేట్కర్,6) 9వ వార్డులో గెలుపొందిన బాణాపురం రాజు,7)10వ వార్డులో గెలుపొందిన ఫర్హానబేగం,8)11వ వార్డులో గెలుపొందిన రుక్మిణి గోపాల్ రెడ్డి,9)12వ వార్డులో గెలుపొందిన షారుఖాన్,10) 13 వ వార్డులో గెలుపొందిన మహేందర్నార్ వివేకానంద, 11)14 వ వార్డులో గెలుపొందిన అభినందిశీచరు. సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన 11మంది అభ్యర్థులకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఘనంగసన్మానించారు.

కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులలో
1)2వ వార్డులో గెలుపొందిన సురేఖ విట్టల్
2)4వ వార్డ దారం శంకర్ సెట్
3)5 వ వార్డులో గెలుపొందిన మహేష్ చౌహన్
4)6 వ వార్డులో గెలుపొందిన భగవాన్ లక్ష్మణ్
5)8వ వార్డులో గెలుపొందిన నగేష్ కుమార్ శేట్కర్
6) 9వ వార్డులో గెలుపొందిన బాణాపురం రాజు
7)10వ వార్డులో గెలుపొందిన ఫర్హానబేగం
8)11వ వార్డులో గెలుపొందిన రుక్మిణి గోపాల్ రెడ్డి
9)12వ వార్డులో గెలుపొందిన షారుఖాన్
10) 13 వ వార్డులో గెలుపొందిన మహేందర్నార్ వివేకానంద
11)14 వ వార్డులో గెలుపొందిన
ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాడి పశువుల కొట్టమొుల. అజోలా నిర్మాణం వెర్మి.

## కోళ్ల షెడ్లు....ఎంపీడీఓ.. ఫీల్డ్ అసిస్టెంట్ సంప్రదించగలరు..

కల్హ్ ర్.13. ఫిబ్రవరి. ప్రజా జ్యోతి..
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన లోని ఫీల్డ్ అసిస్టెంట్ సంప్రదించి సంబంధించిన అభివృద్ధి పనులను సాధించగలరని వ్యవసాయ రైతులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి పథకంలను సద్వినం చేసుకోగలరని స్థానిక కల్హ్ ర్ ఫీల్డ్ అసిస్టెంట్ గుమ్మడి రఘువీర్ తెలిపారు ఆయన మాట్లాడుతూ .(100 పక్షులు)
భూ అభివృద్ధి (ఎస్సీ / ఎస్టీ మరియు ఆర్ఓఎఫ్ఆర్ భూములు)
వ్యవసాయ పొలాలకు గ్రావెల్ రహదారులు
ఏత / తాటి మొక్కల నర్సరీలు. నర్సరీ పెంపకం (9 కోట్ల మొక్కలు) మార్చి 2027 వరకు
మొక్కల సంరక్షణ (నీరు పెట్టడం మరియు కాపలాదారీ)
తోట మొక్కల నాట్లు – డ్రిప్ సేద్యంతో కల్పించబడినవి. గల్లీ నియంత్రణ పనులు (ఎల్బీలు, ఆర్ఎఫ్డీలు, గేబియన్ నిర్మాణం మొదలైనవి)
చెక్ డ్యాములు
పర్కొలేషన్ ట్యాంకులు
ఫార్మ్ పాండ్లు (హెచ్‌డిపిఇ షీట్‌తో 12ఇ12 మరియు 15ఇ15 మీ)
భవనాల పైకప్పుపై వర్షపు నీరు సేకరణ నిర్మాణాలు
బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు
సాగు బావులు
వ్యక్తిగత సోక్ పిట్స్
పాఠశాల మరుగుదొడ్లు (అమ్మాయిల మరుగుదొడ్లు) నిర్మాణం
సిమెంట్ కాంక్రీట్ (జజ) రహదారులు.
గ్రామ పంచాయతీ భవనాలు
అంగన్వాడీ భవనాల

# సదాశివ పేట మున్సిపల్ కార్యాలయం పై కాంగ్రెస్ జెండా

సదాశివపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13 :
పట్టణంలో 26 వార్డులు,.
కాంగ్రెస్ పార్టీకి. 16
బిఆర్ఎస్. 8.
బిజెపి ఒకటి.
స్వతంత్ర అభ్యర్థి. 1.
పేటలో గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్లు.. 1 వార్డు పనికృష్ణ బిఆర్ఎస్...



2 వార్డు కాంగ్రెస్ పార్టీ ఎరుకల నరసింహులు..
3 వార్డు కాంగ్రెస్ రేణుక చిరంజీవి
4 వార్డు బిఆర్ఎస్ నసీర్ .
5 వార్డు కాంగ్రెస్ కూతుజపాతిమ..
6 వార్డు దీ=ూ నాగుల మానెమ్మ విజయ్
7 వార్డు కాంగ్రెస్ పార్టీ అనితవిష్ణువర్ధన్ రెడ్డి
8 వార్డ్ దీ=ూ కొత్త గొల్లసోము.
9 వార్డు కాంగ్రెస్ అరుణ్ కుమార్ 9.
10 వార్డు సాతాని శ్రీశైలం బిఆర్ఎస్.
11వార్డు కాంగ్రెస్ వైద్యం గోపి ప్రియాంక పవన్.
12 వార్డు పులిమామిడి మమత రాజు కాంగ్రెస్.
13 వార్డు దీ=ూ ఎర్ర విశాల నాగరాజుగౌడ్
14 వార్డు బీజేపీ ఉల్లిగడ్డల ఉమారాణి నాగన్న.
15 వార్డు కాంగ్రెస్ ఘౌసియ బేగం.
16 వార్డు కాంగ్రెస్ కొత్త గొల్లలావణ్య చంద్రశేఖర్.
17 వార్డు ఎండి సజ్జి కాంగ్రెస్ పార్టీ ..
18 వార్డు కాంగ్రెస్ బిట్ల నికిత ప్రేమ్...
19 వార్డు. పట్లూరి రోజా నాగరాజుగౌడ్ కాంగ్రెస్.
20 వార్డు కాంగ్రెస్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ...
21 వార్డు కాంగ్రెస్ ఎండి. వాజిద్
22 వార్డు గారెల గౌరీ దేవి తుల్జారాం.
23 వార్డు కాంగ్రెస్ లక్ష్మి ప్రియ భరత్
24 వార్డు దీ=ూ కలీం పటేల్..
25 వార్డు కొవ్వూరిశంకర్ గౌడ్ కాంగ్రెస్
26 వార్డు. బిఆర్ఎస్ అపర్ణ శివరాజ్ పాటిల్

గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులు. కాంగ్రెస్ పార్టీకి 16 సీట్లు రావడంతో జగ్గారెడ్డి ప్రకటించిన చైర్పర్సన్ గా20 వార్డు మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ. వైస్ చైర్పర్సన్ గా మూడోవాడు రేణుక చిరు. ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ. నన్ను ఆశీర్వదించి గెలిపించిన 20వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని. పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతూ నని. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలందరికీ గెలిచిన అభ్యర్థులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## చిన్న గొట్టిముక్కుల జిల్లా పరిషత్ హై స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13: శివ్వంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్కుల జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పదవులను స్వీకరించి పాఠశాల పరిపాలన నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డీఈవోగా రోహిత్,ఎంఈఓగా ఇన్సా,ప్రధానోపాధ్యాయురాలిగా సమీరా బాధ్యతలు చేపట్టగా, ఇతర ఉపాధ్యాయుల పాత్రలను విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులు తమ తమ బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వర్తించి ఉపాధ్యాయుల ప్రశంసలు పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి బుచ్చానాయక్ హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయురాలు ఇందుమతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుబ్బారెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి దోహదపడిందని ఉపాధ్యాయులు తెలిపారు.

## రాజేశ్వర్ తండాలో అభివృద్ధి పనులు ప్రారంభం: సర్పంచ్

సిర్గాపూర్ ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని సర్పంచ్ తాండ గ్రామ పంచాయితీలోని రాజేశ్వర్ తండాలో సర్పంచ్ మంజుల వినోద్ ఐదు లక్షల రూపాయలతో (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల వినోద్ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని, ఎంపీ సురేష్ శెట్కర్, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి సహకారంతో ఈ పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలో ఇంకా చాలా వరకు పనులు పూర్తి చేయాల్సి ఉందని, పంచాయతీ పరిధిలో డ్రైనేజీలు కూడా నిర్మించుకోవడం జరుగుతుందని తండాలో వేసవికాలంలో ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చేసుకోవాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు నాయక్. తండా పెద్దలు బాబు నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.



# డ్వాక్రా మహిళా భవనం నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి

## ఎంపీడీవో సౌమ్య.



మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామాన్ని కొండాపూర్ ఎంపీడీవో సౌమ్య శుక్రవారం ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రం,డ్వాక్రా మహిళ నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 10 లక్షల లక్షల రూపాయలతో మంజూరైన డ్వాక్రా మహిళా సమైక్య భవనం త్వరగా భూమి పూజ చేసి పనులు ప్రారంభించాలని గ్రామ సర్పంచ్, రామచందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్, లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# 10 వార్డ్ కౌన్సిలర్ గా శైలేష్ రెడ్డి ఘన విజయం.

కొండాపూర్ ప్రజా జ్యోతి
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి 10వ వార్డు కాన్సిలర్ గాకాంగ్రెస్ పార్టీ బలపరిచిన భానూరి శైలేష్ రెడ్డి 549 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. ఈ వార్డు లో నలుగురు అధ్యర్థులు పోటీ చేశారు కాంగ్రెస్ నుంచి శైలేష్ రెడ్డి పోటీ చేయగా ఆయనకు 882 బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ప్యాట



విఠల్ రెడ్డి కి 333 బీజేపీ అభ్యర్థి సుమంగళి చంద్రశేఖర్ కు190 స్వాతంత్ర అభ్యర్థి అరవింద్ కులకర్ణి కి 5 ఓట్లు వచ్చాయి. కాగా కాంగ్రెస్ అభ్యర్థి భానూరి శైలేష్ రెడ్డి 549 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. ఈ సందర్భంగా తనకు ఓట్లు వేసి గెలుపుకు సహకరించిన అందరికి శైలేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో కొండాపూర్ కాంగ్రెస్ నేతల సంబరాలు





## వార్డు ప్రజలందరికీ రుణపడి ఉంటా
## 1 ఓటుతో కొడకంచి హరిత గెలుపు

మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 13: పట్టణంలోని 6 వార్డు లో బిఆర్ ఎస్ అభ్యర్థి జీవన్ రావు పై కాంగ్రెస్ అభ్యర్థి 1 ఒక ఓటు తోనే గెలుపొందారు. దింతో శుక్రవారం గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డిజె సౌండ్ తొ నృత్యాలు చేస్తూ వేడుకలు చేశారు. వార్డులో ప్రధాన విధుల గుండా భారీ ర్యాలీగా వెళుతూ మహిళాలు సైతం నృత్యం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. యువకుల కేరింతల మధ్య వేడుకలు జరుపుకున్నారు. సంబరాలలో కాంగ్రెస్ అధ్యక్షులు మందుల గంగాధర్, నాయకులు చంద్ర బోస్, సంఘ శ్రీకాంత్, నర్సింగ్ రావు, యువకులు, మహిళలు ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయినా వేళ



నారాయణఖేడ్,ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి) ఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉన్నతస్థాయి అధికారులు,ఉపాధ్యాయులుగా వ్యవహారించారు.చీఫ్ సెక్రటరీగా వి.కీర్తన,విద్యాశాఖ మంత్రిగా మేవీన్,కలెక్టర్ గా మునజ్జ,ఆర్డీడిగా సోబియా,సబ్ కలెక్టర్ గా చందన,డిఈఓ గా జ్ఞానవర్షిత, ప్రధానో పాధ్యాయులుగా స్వాతి,ఆయా సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహారించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖేడ్ ఎస్సై శ్రీశైలం హాజయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..త్వరలో జరుగనున్న 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని,నిరంతర కఠోర శ్రమ ఉన్నత శిఖరాలకు చేర్పుతుంది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుబూతులు పంచుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



### సదాశివపేట,సంగారెడ్డి గడ్డపై కాంగ్రెస్ జెండా హవా. సంబరాల్లో పార్టీ శ్రేణులు



కొండాపూర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో కొండాపూర్ మండల పార్టీ శ్రేణులు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పట్టణాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ, ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. పార్టీ జెండాలతో వీధులు నిండిపోగా, విజయ నినాదాలతో వాతావరణం ఉత్సాహంగా మారింది. ప్రజల ఆశీర్వాదంతో ఈ విజయం సాధ్యమైందని నాయకులు పేర్కొంటూ, మున్సిపాలిటీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. పట్టణాల శుభ్రత, మౌలిక వసతుల మెరుగుదల, పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయం స్థానిక రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో హాలో సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నరసింహారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, జనరల్ సెక్రెటరీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మల్కాపూర్ సర్పంచ్ అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## తల్లి కొడుకుల విజయం

మెదక్ ప్రతినిధి: మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన తల్లి-కొడుకులు విజయం సాధించడం విశేషంగా నిలిచింది. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో 14వ వార్డు నుంచి పోటీ చేసిన దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్, బీజేపీ అభ్యర్థి నాయిని యశోద ప్రసాద్ పై 256 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. అలాగే 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి నరేష్ గౌడ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ కౌన్సిలర్ అరేళ్ళ గాయత్రి మల్లికార్జున్ గౌడ్ పై 58 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ విజయంతో లక్ష్మీ హ్యాట్రిక్ నమోదు చేయగా, తల్లి-కొడుకుల గెలుపుతో రెండు కాలనీల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి.



# రాజేశ్వర్ తండాలో అభివృద్ధి పనులు ప్రారంభం: సర్పంచ్

సిర్గాపూర్ ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని సర్పంచ్ తాండ గ్రామ పంచాయితీలోని రాజేశ్వర్ తండాలో సర్పంచ్ మంజుల వినోద్ ఐదు లక్షల రూపాయలతో (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల వినోద్ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని, ఎంపీ సురేష్ శెట్కర్, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి సహకారంతో ఈ పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలో ఇంకా చాలా వరకు పనులు పూర్తి చేయాల్సి ఉందని, పంచాయతీ పరిధిలో డ్రైనేజీలు కూడా నిర్మించుకోవడం జరుగుతుందని తండాలో వేసవికాలంలో ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చేసుకోవాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు నాయక్. తండా పెద్దలు బాబు నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

